Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

బుధవారం 19/08/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన



**టీ మీడియా,ఆగస్టు18 హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా, బ్రిటన్ పర్యటన షెడ్యూల్ ఖరారయ్యింది. ఈనెల 20 నుంచి 30 వరకు యూకే, అమెరికాలో సీఎం పర్యటించనున్నారు. సీడబ్ల్యూసీ సమావేశంలో సీఎం పాల్గొంటారు. రాత్రి దిల్లీ నుంచి లండన్‌కు బయలుదేరనున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రెండు దేశాల్లో ఉన్న పలు వర్సిటీలను సందర్శించనున్నారు. అలాగే అక్కడి వర్సిటీ బృందాలతో సమావేశం కానున్నారు. లండన్?లో పర్యటన అనంతరం రేవంత్?రెడ్డి అమెరికాకు వెళ్తారు.: 29న న్యూయార్క్ నుంచి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతారు. ఆగస్టు 30న సీఎం హైదరాబాద్?కు చేరుకుంటారు.

# సర్వాయి పాపన్న గౌడ్ కి అమరుల ప్రాధాన్యత

### ⏭ ట్యాంక్‌బండ్ వద్ద విగ్రహం ⏭ ఆవిష్కరించిన సీఎంరేవంత్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 18 ,హైదరాబాద్ బ్యూరో :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఏ ఒక్క కులానికో, మతానికో పరిమితం కాలేదని, బహుజనులను ఏకతాటిపైకి తెచ్చి గోల్కొండ కోటపై జెండా ఎగురవేశారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రజాపాలనను కాపాడుకోవాలని, మళ్లీ పాత దొరలు గద్దెనెక్కేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. తెలంగాణ చరిత్రలోనే బీసీల జనాభా లెక్కలు తేల్చి సామాజిక న్యాయం అందించిన తొలి ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

**స్ఫూర్తి నింపేలా ఉండాలి**

హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని మంత్రులు, గౌడ సంఘాల నేతల సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. గౌడ, యాదవ, ముదిరాజ్, దళిత వర్గాలను ప్రోత్సహించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో



కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన నేత, గీత కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం నిత్యం స్ఫూర్తి నింపేలా ఉండాలని సీఎం రేవంత్?రెడ్డి ఆదేశించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అమరవీరుల స్తూపానికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న గౌడ్ విగ్రహానికి ఉండాలన్నారు. 2029లో మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమావ్యక్తం చేశారు. నేత, గీత కార్మికులకు పింఛన్ ఇవ్వాలని ఆదేశించామన్నారు. ప్రభుత్వ పొలాలు ఎక్కడున్నా ఈత, తాటిచెట్లు పెంచాలని రేవంత్ రెడ్డి సూచించారు. వాటిని పెంచితే కల్తీ లేని కల్లు వస్తుందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, కాలువ గట్ల వెంబడి నాటాలన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక న్యాయం**

కులవృత్తులను గౌరవిస్తూనే పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ చదివించాలని తల్లిదండ్రులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు (మిగతా 3లో)

# అక్టోబర్‌లోగా స్థానిక సంస్థల ఎన్నికలు

### బీసీ రిజర్వేషన్ల అమలుకు కేబినెట్ ఆమోదం



**టీ మీడియా, ఆగస్టు 18 , అమరావతి బ్యూరో :** స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.1 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించింది. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన సుమారు రూ.16,500 కోట్ల నిధులు మురిగిపోకుండా అక్టోబర్‌లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఏపీ పంచాయతీరాజ్ చట్టం–1994 నిబంధనల ప్రకారం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. న్యాయపరమైన అంశాల్లో ఉన్న 23 మునిసిపాలిటీల విలీనాన్ని తర్వాత పరిశీలిద్దామని, ముందుగా అన్ని స్థానిక సంస్థల్లో ఎన్నికలు నిర్వహిద్దామని స్పష్టం చేశారు.

మేయర్ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలని, పాత విధానంలో ఒక్క డిప్యూటీ మేయర్ పదవికే పరిమితం కావాలని నిర్ణయం తీసుకుంది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు ఉండదని, ప్రస్తుతం అమల్లో ఉన్న రిజర్వేషన్లే కొనసాగుతాయని స్పష్టం చేసింది. బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు కేబినెట్‌కు వివరించారు. ప్రస్తుతం ఉన్న 13 జెడ్పీలను జిల్లాల పునర్విభజనకు అనుగుణంగా 28 జిల్లా పరిషత్‌లుగా ఏర్పాటు (మిగతా 2లో)

# 25 టన్నుల కల్తీ నెయ్యి




### ⏭ హెచ్‌ఫాస్ట్ తనిఖీల్లో స్వాధీనం

### ⏭ 10.5 టన్నుల ముడి సరుకు సీజ్

**టీ మీడియా, ఆగస్టు 18 ,హైదరాబాద్ బ్యూరో :** కల్తీ ఆహారపదార్థాలపై ఉక్కుపాదం మోపాలనే తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలపై హెచ్?ఫాస్ట్? రంగంలోకి దిగింది. ఈ మేరకు హైదరాబాద్? నగరంలో కల్తీ నెయ్యి తయారీ కేంద్రాలపై హెచ్?–ఫాస్ట్? అధికారులు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో దాదాపు 25.5 టన్నుల కల్తీనెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. దీని తయారీకి వాడుతున్న 10.5 టన్నుల ముడి పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. తనిఖీల అనంతరం డీసీపీ గైక్వాడ్ మాట్లాడుతూ మొత్తం 130 కేంద్రాల్లో దాడులు నిర్వహించినట్లుగా వివరించారు. స్కిమ్డ్ మిల్క్, క్రీమ్, పామాయిల్, గంజి స్టార్చ్?ను ఉపయోగించి కల్తీ నెయ్యి తయారీ చేస్తున్నట్లుగా గుర్తించామన్నారు. వనస్పతి నూనె, రవ్వ కలిపి కల్తీ నెయ్యి తయారు చేస్తున్నారని చెప్పారు.

కల్తీ నెయ్యి అమ్మితే కఠిన చర్యలు హెచ్?ఫాస్ట్? నిర్వహించిన దాడుల్లో 8.7 టన్నుల క్రీమ్, 1,200 లీటర్ల పామాయిల్ సీజ్ చేసినట్లుగా డీసీపీ గైక్వాడ్? వివరించారు. 600 లీటర్ల వనస్పతి నూనె, 30 కిలోల గంజి స్టార్చ్, నెయ్యి ఫ్లేవర్ కోసం వాడుతున్న 3 రకాల కెమికల్స్ 6 సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. హరియాణా, కర్ణాటక, తమిళనాడు, యూపీ, మధ్యప్రదేశ్ నుంచి క్రీమ్ తెస్తున్నారని చెప్పారు. కల్తీ నెయ్యిని ప్రముఖ బ్రాండ్లతో లేబుల్ చేసి అమ్ముతున్నామని తెలిపారు. ఫుడ్? సేఫ్టీ లైసెన్స్ లేకుండా లూజు నెయ్యి అమ్మితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. కల్తీ నెయ్యికి సంబంధించి ల్యాబ్ రిపోర్టులు నిన్న వచ్చాయని తెలిపారు.

డీసీపీకల్తీ ఆహారపదార్థాలతో ప్రజారోగ్యానికి గండి : ఆహార పదార్థాలను విచ్చలవిడిగా కల్తీ చేస్తూ కొంతమంది అక్రమార్కులు సమాజంపై నిశ్శబ్ద దాడికి దిగుతున్నారు. రసాయనాలు, నాణ్యత లేని కల్తీ ఆహారపదార్థాలతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. కల్తీ ఆహారంపై ఉక్కుపాదం మోపాలన్న ప్రభుత్వ ఆదేశాలతో కల్తీ రాయుళ్లపై హెచ్?–ఫాస్ట్? కొరడా ఝులిపించింది. ఇటీవల ఫుడ్?సేఫ్టీ అధికారులు పలు హోటళ్లలో నిర్వహించిన తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పరిశుభ్రత లేని ఆహారపదార్థాలు, బొద్దింకలు లాంటివి దర్శనమిచ్చాయి.

# ఘోర రోడ్డు ప్రమాదం

### ⏭ 8 మంది కూలీలు మృతి

**టీ మీడియా, ఆగస్టు 18 , ఢిల్లీ బ్యూరో :** మధ్యప్రదేశ్?లో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కూలీలతో వెళ్తున్న వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 8 మంది కూలీలు మృతి చెందారు. మరో 32 మంది గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు, అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, భింద్–గ్వాలియర్ జాతీయ రహదారిపై చిమ్కా గ్రామం సమీపంలో మంగళవారం రాత్రి సుమారు 1 గంట సమయంలో ఈ ప్రమాదం జరిగింది. గ్వాలియర్‌లో వ్యవసాయ పనులు పూర్తి చేసుకున్న కూలీలు, ఉత్తర్?ప్రదేశ్‌లోని లఖింపుర్ ఖేరీలో ఉన్న తమ గ్రామానికి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అయితే, జాతీయ రహదారిపై ఉన్న పశువులను తప్పించబోయి డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసులు పేర్కొన్నారు.



వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న డంపర్ ట్రక్కును ఢీకొట్టిందని గోహద్ చౌరాహా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ రామ్‌నరేశ్ యాదవ్ తెలిపారు. ప్రమాద దాటికి వాహనం తీవ్రంగా దెబ్బతిందని, అందులోని పలువురు కూలీలు వాహనంలోనే చిక్కుకుపోయారని ఆయన చెప్పారు. ఘటన సమయంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా, ముగ్గురు ఆసుపత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారందరినీ వెంటనే గోహద్‌లోని ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన వారిని గ్వాలియర్‌కు పంపించారు. అయితే, ఆవును కాపాడే ప్రయత్నంలోనే ఈ ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదంలో గాయపడిన కూలీ పేర్కొన్నారు. కాగా, ఈ ప్రమాదం చీఎ–719పై రహదారి (మిగతా2లో)

## ఇంటెలిజెన్స్ అధికారినంటూ రూ.లక్షల్లో ఛీటింగ్



### ⏭ ఇంటికి వెళ్లిన పోలీసులకు దిమ్మదిరిగే షాక్!

**టీ మీడియా, ఆగస్టు 18 , మంచిర్యాల :** తమ వద్ద లక్షల రూపాయలు అప్పు చేసి ఒకడు మోసం చేశాడంటూ పోలీసులకు ఫిర్యాదులు వచ్చాయి. నిందితుడి కోసం ఓ ఇంటి తలుపు తట్టిన వారికి ఊహించని షాక్ తగిలింది. అది ఓ పోలీస్ ఉన్నతాధికారి ఇల్లు అయినా చట్టం తన పని తానూ చేయక తప్పదు అంటారుగా షాక్ నుంచి తేరుకున్న పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసులు ఎంట్రీ ఇవ్వనంత వరకు వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా బాగానే సాగింది. చట్టాన్ని తన చుట్టంలా భావించి దానితో అడుకోవాలని చూసినందుకు అతని అసలు, దాని అతిథి మర్యాదలు ఎలా ఉంటాయో రుచిచూపించింది.

సాధారణ పౌరుడిగా చట్టం గురించి తెలుసుకోవడంలో తప్పులేదు. కానీ దాని లొసుగులు తెలుసుకుని ఆటలు ఆడుకోవాలని చూస్తే అసలుకే ఎసరు వస్తుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. అలా చట్టం పేరు చెప్పుకుని దర్జాగా కాలం (మిగతా2లో)

# మాదిగ విద్యార్థుల చలో హైద్రాబాద్



**టీ మీడియా,ఆగస్టు18 ,పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజి లో మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేయాలని మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీల నిర్మాణం అక్టోబర్ 06 న హైదరాబాదులో ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభ విజయవశీతానికై మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మొలకలపల్లి పరుష రాముడు మాదిగ ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా కో ఇన్ ఛార్జ్ మీసాల గణేశ్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్ సి వర్గీకరణ కోసం సుదీర్ఘ పోరాటం చేసి సాధించుకున్నాం సాధించుకున్న వర్గీకరణ ఫలాలను జాతికి అందించాల్సిన బాధ్యత మనదేనని ఎం ఎస్ ఎఫ్ ఎం అర్ పి ఎస్ సమాజంలోని అన్ని వర్గాల కోసం పోరాటం చేసిన చరిత్ర ఉంది. అక్టోబర్ 06 న హైదరాబాదులో జరిగే మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను డిమాండ్ చేస్తూ సభను విజయవంతం చేయాలనీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది.

# ఇందిరమ్మ ఇళ్లకు రూ.230కే సిమెంట్ బస్తా



● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**టీ మీడియా,ఆగస్టు18 హైదరాబాద్:** తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సిమెంట్‌ను తక్కువ ధరకే అందించేందుకు సిమెంట్ పరిశ్రమలు ముందుకొచ్చాయి. ఇందిరమ్మ ఇళ్లకు సిమెంట్ బస్తాను రూ.230కే అందించేందుకు పరిశ్రమల యాజమాన్యాలు అంగీకరించినట్లు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్ ధర తగ్గింపుపై మంగళవారం సచివాలయంలో సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలతో మంత్రి సమావేశమయ్యారు. పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సిమెంట్ పరిశ్రమలు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

**రూ.230కే బస్తా..**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్‌ను తక్కువ ధరకే అందించాలని మంత్రి పరిశ్రమల ప్రతినిధులను కోరారు. ఆయన విజ్ఞప్తికి స్పందించిన సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు ఒక్కో బస్తాను రూ.230కే అందించేందుకు అంగీకరించాయని మంత్రి తెలిపారు.పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవితం, సామాజిక భద్రత, ఆత్మగౌరవం కల్పించే ఈ కార్యక్రమానికి పరిశ్రమలు సహకరించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సహకారానికి సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

**కలిసి పనిచేస్తే లక్ష్యం త్వరగా..**

ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజలు సమష్టిగా పనిచేస్తే తెలంగాణలో గుడిసెలు లేని రాష్ట్రం లక్ష్యాన్ని త్వరగా సాధించవచ్చని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పరిశ్రమలు తమ వంతు సహకారం అందించాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఈ పథకంలో పరిశ్రమల భాగస్వామ్యం వల్ల లబ్ధిదారులకు నిర్మాణ వ్యయం కొంత మేర తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# అక్టోబర్‌లోగా స్థానిక సంస్థల ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని కేబినెట్ నిర్ణయించింది. మొత్తం 57 అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**జాబ్ క్యాలెండర్‌పై కీలక నిర్ణయం**

ఉద్యోగాల కల్పన, పరిశ్రమలు, ఐటీ, ఇంధనం, పర్యాటక రంగాలకు సంబంధించిన కీలక ప్రతిపాదనలపై నిర్ణయాలు తీసుకున్నారు. 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్‌పై కీలక నిర్ణయం తీసుకున్నారు. బీసీ విద్యార్థులకు ఐఐటీ–జెఇఇ, నీట్ కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు బిల్లు, ఉన్నత విద్యలో ఫీజుల నిర్ణయానికి కొత్త కమిషన్ బిల్లుపై చర్చించింది.

**మద్యం బ్రాండ్లకు పిచ్చిపిచ్చి పేర్లు పెట్టొద్దు**

మంత్రివర్గ అజెండా అంశాలపై చర్చ పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ పరిణామాలపై మంత్రులు, అధికారులతో చర్చించారు. ద్రవ్యోల్బణం పెరుగుతున్న నేపథ్యంలో ధరల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో వస్తున్న నెగిటివ్ కామెంట్లపై ధీటుగా స్పందించాలని సూచించారు. మద్యం బ్రాండ్లకు పిచ్చిపిచ్చి పేర్లు పెట్టకుండా కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అక్రమంగా కంటైనర్లలో ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

భద్రత, హైవేపై సంచరించే పశువుల సమస్యపై మరోసారి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది. మరోవైపు, ఈ ఘటనపై ఉత్తర్?ప్రదేశ్? ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్? స్పందించారు. ప్రమాదంలో 8 మంది చనిపోవడంపై విచారణ వ్యక్తం చేశారు. మృతులు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని, ప్రమాదంలో మరణించిన ఉత్తర్?ప్రదేశ్ పౌరుల మృతదేహాలను వారి సొంత జిల్లాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు అలాగే, గాయపడిన వారికి సరైన చికిత్స అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని తెలిపారు.

# ఇంటెలిజెన్స్ అధికారినంటూ రూ.లక్షల్లో ఛీటింగ్

(మొదటి పేజీ తరువాయి)

వెల్లదీస్తున్న ఓ జంటను పోలీసులు అరెస్ట్ చేశారు. చట్టం పేరు చెప్పుకుని లక్షలు కాజేసినందుకు చివరకు జైల్లో ఊచలు లెక్కపెట్టక తప్పలేదు. ఇన్నాళ్లూ తమ కళ్లుగప్పి గుట్టుగా మోసాలకు పాల్పడుతున్న వారి తెలివిని చూసి పోలీసులు ఆశ్చర్యపోయారు.

**మార్ఫింగ్ ఫొటోలతో నమ్మబలికి**

మంచిర్యాల జిల్లాకు చెందిన అలగోపు శ్రీధర్ తాను పోలీస్ విభాగంలో ఉన్నతాధికారినంటూ చుట్టుపక్కల వారికి పరిచయం చేసుకునేవాడు. పైగా ఇంటెలిజెన్స్ విభాగం కాబట్టి నా ఉద్యోగ బాధ్యతలు చాలా గోప్యంగా ఉంటాయి అందుకే అధికారికంగా బయటకు చెప్పకూడదని నమ్మబలికేవాడు. ఇక ఇంటెలిజెన్స్ విభాగం అంటే ఎవ్వరూ అనుమానించరన్నది అతని ఎత్తుగడ. అయినా ఉత్తి మాటలు ఎవరు నమ్ముతారు సాక్ష్యాలు కావాలిగా అందుకే టెక్నాలజీని ఉపయోగించాడు. ఖాకీ యూనిఫాంలో అసలు పోలీస్‌ను పోలీనట్టుగా మార్ఫింగ్ ఫొటోలను రెడీ చేశాడు.

# పంచాయతీ కార్మికుల సమ్మె

● ఎంపీడీవో కార్యాలయం ఎదుట రిలే దీక్షలు




**టీ మీడియా,ఆగస్ట్18,సింగరేణి(కారేపల్లి):** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి మండలంలోని 41 గ్రామపంచాయతీలకు చెందిన కార్మికులు మంగళవారం సమ్మె చేపట్టారు.తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట టెంట్ ఏర్పాటు చేసి రిలే దీక్షలు నిర్వహించారు.సీఐటీయూ సింగరేణి మండల కన్వీనర్ కే.నరేంద్ర కార్మికులకు పూలమాలలు వేసి రిలే దీక్షలను ప్రారంభించారు.యూనియన్ మండల కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నరేంద్ర మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేసిన సమయంలో కాంగ్రెస్ నాయకులు వారి పోరాటానికి మద్దతు తెలిపారని గుర్తు చేశారు. కార్మికుల డిమాండ్లు న్యాయమైనవని,అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని,మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని,జీవో నంబర్ 51ను సవరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లకు పైగా గడుస్తున్నా హామీలు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. కార్మికులను విధుల నుంచి తొలగిస్తున్న గ్రామపంచాయతీల సర్పంచులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విధుల్లో ఉంటూ మరణించిన గ్రామపంచాయతీ కార్మికుల దహన సంస్కారాలకు కనీసం రూ.30 వేల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇళు ,,ఇంటి స్థలాలు,డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రస్తుతం సమస్యల పరిష్కారం కోసం రెండు రోజుల సమ్మె చేపట్టామని,ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో సుదీర్ఘ సమ్మెతో పాటు ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి వంటి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నరేంద్ర హెచ్చరించారు.ప సమ్మె,రిలే దీక్షల్లో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే హుస్సేన్,మండల కోశాధికారి గుగులోతు శ్రీను,నాయకులు బొళ్ల కొమరయ్య,పాలిక తిరపయ్య,యాదగిరి, ఉపేందర్,సుల్తానా,హేమచంద్,సుక్య,అచ్చయ్య,పి ాట్లర్,మంగీలాల్ తదితరులతో పాటు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ





**టీ మీడియా,ఆగస్టు18 , ఖమ్మం:** ఖమ్మం నగరంలో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాలను బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముందుగా ముస్తఫానగర్‌కు చెందిన బొమ్మ విద్యా సంస్థల వైస్ చైర్మన్ సత్యప్రసాద్ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఆయన తండ్రి, బొమ్మ విద్యా సంస్థల చైర్మన్ రాజేశ్వరరావుతో పాటు కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ నామ పరామర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన సత్యప్రసాద్ చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. అనంతరం గట్టయ్య సెంటర్‌లో ఇటీవల నిర్మల్ హృదయ్ స్కూల్ ఫౌండర్, కరస్పాండెంట్ సాంబశివరెడ్డి మృతి చెందిన నేపథ్యంలో ఆయన స్వగృహానికి వెళ్లారు. అక్కడ ఆయన కుమారులు సుధాకర్‌రెడ్డి, రవి భరత్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. సాంబశివరెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. తర్వాత బ్యాంక్ కాలనీ వాస్తవ్యులు అట్లూరి చంద్రశేఖర్‌రావు భార్య సులోచన ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సులోచన చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను నామ పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మాజీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, ఖమ్మం కార్పొరేషన్ బీఆర్ఎస్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బుల్, మాజీ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్, నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, మరికంటి రేణు బాబు, అమరగాని వెంకన్న, మన్నేపల్లి వెంకటేశ్వరరావు, బండారు శ్రీను, పరమేశ్వరరావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐతో అరాచకం

**చట్టం పేరుతో అడ్డగోలు దందా?**

**టీ మీడియా,ఆగస్టు18 ,ఖమ్మం:** ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచేందుకు తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టం కొందరి తీరుతో దుర్వినియోగానికి గురవుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాల్సిన చట్టాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు లేదా అధికారులపై ఒత్తిడి తీసుకురావడానికి ఉపయోగిస్తున్నారనే ఫిర్యాదులు అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

ప్రభుత్వ శాఖలు, ఉద్యోగులు, ఆసుపత్రులు, సంస్థల అనుమతులు, ఆస్తులు, ఇతర వ్యక్తిగత వివరాలకు సంబంధించిన అంశాలపై వరుసగా సమాచార హక్కు దరఖాస్తులు దాఖలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే ఈ దరఖాస్తుల వెనుక నిజమైన ప్రజా ప్రయోజనం ఉందా? లేక ఇతర ప్రయోజనాలున్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**'సమాచారం' ముసుగులో సెటిల్‌మెంట్లా?**

ఒక అంశంపై సమాచార హక్కు దరఖాస్తు చేయడం, అనంతరం సంబంధిత అధికారులు లేదా వ్యక్తులను సంప్రదించడం, సమస్యను పరిష్కరించుకోవాలంటూ ఒత్తిడి తీసుకురావడం వంటి వ్యవహారాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఆర్థిక ప్రయోజనాల కోసం ఒత్తిళ్లు తెస్తున్నారనే ఫిర్యాదులు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవమెంత అన్నది అధికారిక విచారణలో తేలాల్సి ఉంది.

**ఒకరే.. పేర్లు మాత్రం వేరు?**

ఖమ్మం జిల్లాలో ఒకే వ్యక్తి వివిధ పేర్లతో పెద్ద సంఖ్యలో సమాచార హక్కు దరఖాస్తులు చేస్తున్నారనే ఆరోపణలు చర్చకు దారితీస్తున్నాయి. ఒక్క వ్యక్తి 30 నుంచి 40 వరకు దరఖాస్తులను వేర్వేరు పేర్లతో దాఖలు చేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నట్లు సమాచారం.దరఖాస్తుల విషయంలో కొందరు అధికారులు, ఉద్యోగులతో ఫోన్ ద్వారా సంప్రదింపులు జరుగుతున్నప్పటికీ, తమపై ఒత్తిడి వస్తుందనే భయంతో కొందరు




ఉద్యోగులు అధికారికంగా ఫిర్యాదు చేసేందుకు వెనుకాడుతున్నారనే ప్రచారం ఉంది.

**వ్యక్తిగత వివరాలపైనా ఆరా**

ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన ప్రభుత్వ రికార్డులతో పాటు వ్యక్తుల ఆస్తులు, వ్యక్తిగత వివరాలు, సంస్థల అనుమతులు, ఆసుపత్రుల అనుమతి పత్రాలు తదితర అంశాలపై కూడా దరఖాస్తులు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.సమాచార హక్కు చట్టం పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సమాచారాన్ని కోరడం చట్టబద్ధమైన హక్కే అయినప్పటికీ, వ్యక్తిగత సమాచారానికి సంబంధించిన అంశాల్లో చట్టంలోని మినహాయింపులు, గోప్యతా నిబంధనలు కూడా వర్తిస్తాయి. కాబట్టి ప్రతి దరఖాస్తును చట్టపరమైన నిబంధనల ప్రకారం పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**చట్టాన్ని కాపాడాల్సిందే**

అవినీతి, అక్రమాలు, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం వంటి అంశాలను వెలుగులోకి తీసుకురావడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తోంది. ప్రజల చేతిలో ఇది ఒక ముఖ్యమైన ప్రజాస్వామ్య సాధనం.అయితే చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు నిజమైతే, వాటిపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో నిజాయితీగా ప్రజా ప్రయోజనం కోసం =ు×ని వినియోగించే పౌరుల హక్కులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాల్సిన బాధ్యత కూడా అధికారులపై ఉంది.

**పోలీసుల దృష్టి సారించాలి**

ఒకే వ్యక్తి వివిధ పేర్లతో దరఖాస్తులు చేస్తున్నారా? దరఖాస్తుల వెనుక ఇతర ప్రయోజనాలు ఉన్నాయా? అధికారులపై అక్రమ ఒత్తిళ్లు తెస్తున్నారా? ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయా? వంటి అంశాలపై ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులు, పోలీసులు చట్టపరంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.ప్రజా ప్రయోజనం కోసం రూపొందించిన సమాచార హక్కు చట్టం వ్యక్తిగత వేధింపులు లేదా ఒత్తిళ్లకు సాధనంగా మారకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని విచారణలో తేలితే బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో నిరాధార ఆరోపణలకు తావులేకుండా పారదర్శక విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

# అంగన్వాడీ పోస్టు భూదాత కుటుంబానికే



**గ్రామస్థుల డిమాండ్**

**టీ మీడియా, ఆగష్టు 18,ఆళ్లపల్లి :**
ఆళ్లపల్లి మండల పరిధిలోని సంధి బంధం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి సంబంధించి ఆయా పోస్టును భూదాత కుటుంబానికే కేటాయించాలని గ్రామస్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు 2008లో గ్రామ పరిధిలోని అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణం కోసం స్థానిక నివాసి బొమ్మల కనకరాజు తన సొంత భూమిని విరాళంగా ఇచ్చారు. ఆనాటి నుండి ఇటీవల రిటైర్మెంట్ పొందే వరకు ఆయన తల్లి బొమ్మల లక్ష్మి అదే కేంద్రంలో అంగన్వాడీ ఆయాగా ఎంతో నిష్ఠతో విధులు నిర్వర్తించారు.ఇటీవల లక్ష్మి రిటైర్ కావడంతో ఖాళీ అయిన సంధి బంధం అంగన్వాడీ ఆయా పోస్టు భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే, కేంద్రం ఉన్న భూమికి సంబంధించి తమ వద్దే పట్టా ఆధారాలు ఉన్నాయని, ఆనాడు తమ స్థలాన్ని అంగన్వాడీ కేంద్రం కోసం దానం చేశామని బొమ్మల కనకరాజు తెలిపారు. తమ కుటుంబానికి జీవనాధారంగా ఉన్న ఈ ఆయా పోస్టును తమకే తిరిగి కేటాయించాలని ఆయన కోరారు.దీనికి సంధి బంధం గ్రామ ప్రజలు కూడా సంపూర్ణ మద్దతు తెలిపారు. భూమిని దానం చేసిన బొమ్మల కనకరాజు కుటుంబానికే ఈ పోస్టు ఇవ్వడం న్యాయమని, స్థానిక అంగన్వాడీ కేంద్రంలో ఎవరు ఆయా పోస్టుకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ కనకరాజు కుటుంబ సభ్యులే అందులో పనిచేసేందుకు అర్హులని గ్రామస్తులు స్పష్టం చేశారు. భూమి ఇచ్చి గ్రామానికి సేవ చేసిన కుటుంబానికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇంటింటికీ సర్పంచ్ వాసం సుస్మిత

**డ్రై డేపై ప్రత్యేక అవగాహన**

**టీ మీడియా, ఆగష్టు 18 ఆళ్లపల్లి**
ఆళ్లపల్లి మండల కేంద్రంలో సీజనల్ వ్యాధుల నివారణే ధ్యేయంగా సర్పంచ్ వాసం సుస్మిత ఆధ్వర్యంలో 'డ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు సర్పంచ్ స్వయంగా గ్రామంలోని ప్రతీ ఇంటికీ వెళ్లి పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ వాసం సుస్మిత మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇళ్ల పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. నిల్వ ఉన్న నీటిలోనే డెంగ్యూ, మలేరియా వ్యాప్తి చెందించే దోమలు వృద్ధి చెందుతాయని, ప్రజలు అవగాహనతో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వారంలో కనీసం ఒక రోజు నీటి పాత్రలు, పూల కుండీలు, కూలర్లలోని నీటిని పారబోసి ఆరబెట్టాలి.



వాడని పాత టైర్లు, కొబ్బరి బొండాలు, ఖాళీ సీసాలలో వర్షపు నీరు చేరకుండా పడేయాలితాగునీటి ,ఇతర గృహ వినియోగ నీటి పాత్రలపై తప్పనిసరిగా మూతలుజ్వరం, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్‌లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో వైద్యం అరకొరే..



**ప్రభుత్వ దవాఖాన సమస్యలపై సీపీఐ(ఎం) సర్వే**

**టీ మీడియా,ఆగస్ట్18,సింగరేణి(కారేపల్లి):**
ఏజెన్సీ ప్రాంతంలోని పేద,గిరిజన ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సిన ప్రభుత్వం కనీస సౌకర్యాల కల్పనపై కూడా తగిన దృష్టి పెట్టడం లేదన్నారు.మంగళవారం కారేపల్లి మండల కేంద్రంలోని పీహెచ్‌సీని సీపీఐ(ఎం) బృందం సందర్శించి సమస్యలపై సర్వే నిర్వహించింది.ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు,వైద్యులు,సిబ్బంది వివరాలతో పాటు మందుల లభ్యత,వైద్య పరికరాలు,రోగులకు అందుతున్న సౌకర్యాలను బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని పేద,గిరిజన ప్రజలు ప్రధానంగా ప్రభుత్వ వైద్యంపైనే ఆధారపడుతున్నారని తెలిపారు.ఆసుపత్రిలో ఎక్స్‌రే,అవసరమైన రోగ నిర్ధారణ పరికరాలు అందుబాటులో లేకపోవడంతో పేదలు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కారేపల్లి మండల ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో పెట్టుకుని పీహెచ్‌సీని సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేసి 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలనే డిమాండ్ ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు.ఆసుపత్రి పూర్తిస్థాయిలో పనిచేసేలా అవసరమైన వైద్యులు,సిబ్బంది,మందులు,ఆధునిక వైద్య పరికరాలను సమకూర్చాలని డిమాండ్ చేశారు.పీహెచ్‌సీలో ఖాళీగా ఉన్న మహిళా వైద్యురాలు, ఫార్మాసిస్ట్, సూపర్‌వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.మండలంలోని మాణిక్యారం, చీమలపాడు ప్రాంతాల్లో కొత్త పీహెచ్‌సీలను మంజూరు చేసి ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సర్వేలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కె.నరేంద్ర,నాయకులు వజ్జా రామారావు,యనమనగండ్ల రవి,కొండబోయిన ఉమావతి,బానోత్ బన్సీలాల్,తలారి దేవప్రకాష్, కేశగాని ఉపేందర్,ముక్కా సీతారాములు, దాసరి మల్లయ్య,అజ్మీర్ శోభన్,రేగళ్ల మంగయ్య,ముండ్ల ఏకాంబరం, పండగ కొండయ్య,ఎండీ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే జయంతి



**టీ మీడియా ,ఆగస్టు 18 ,ఆత్మకూరు:**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం కేంద్రంలోని సాయిబాబా గుడిలో పూజా కార్యక్రమం పాల్గొన్న బాలల హక్కుల పరిరక్షణ సమితి చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి జయంతి సందర్భంగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల్ నాయకులు, నర్వ మండల నాయకులు ,అమరచింత మండల నాయకులు, చిన్న చింతకుంట మండల నాయకులు తదితర దయాకర్ రెడ్డి అభిమాన నాయకులు పాల్గొన్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది.

# సర్వాయి పాపన్న గౌడ్ కి అమరుల ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)
కుటుంబ న్యాయం మాత్రమే జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక న్యాయం చేస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నేత, గీత కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని సీఎం తెలిపారు. బీసీల జనాభా లెక్కలు తేల్చి సామాజిక న్యాయం అందించిన తొలి ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్న కేటీఆర్, హరీశ్?రావు ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. రాష్ట్రంలో కరవు రావాలని కోరుకుంటూ అఘోరాలతో చేతబడులు చేయించారని ఆరోపించారు. పాత దొరల పాలన మళ్లీ రావడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని ప్రజలను కోరారు.గత బీఆర్ఎస్ పాలనపై సీఎం రేవంత్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'నాడు గొర్రెలు, బర్రెలు, చేపలు పంపిణీ చేసి రాజ్యం వాళ్లు ఏలుతూ, మనల్ని కుల వృత్తులకే పరిమితం చేయాలని చూశారు' అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ సీఎం అయితే ఆయన కొడుకు కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్, అల్లుడు హరీశ్ రావు మంత్రి అయ్యారని.. అదే రేవంత్ సీఎం అయితే బీసీ నేత మహేశ్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్, సీతక్క, వాకిటి శ్రీహరి మంత్రులయ్యారని వ్యంగ్యాస్త్రాలు విసిరారు.

# ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

**టీ మీడియా, ఆగస్టు 18 టేక్మాల్ :**
ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు సాంప్రదాయ వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని టేక్మాల్ మండల వ్యవసాయాధికారి (ఏవో) రాంప్రసాద్ సూచించారు. టేక్మాల్ మండలం బోడ్మట్‌పల్లిలోని ఒక వరి వ్యవసాయ క్షేత్రం వద్ద రైతులకు ఎల్ నినో ప్రభావం, పంటల మార్పిడిపై ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులను తట్టుకోవడానికి రైతులు వరికి బదులుగా పెసర, మినుము, కంది, జొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని పిలుపునిచ్చారు. మండలంలో ఇప్పటికే జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైతులు జొన్న పంటను అధికంగా సాగు చేసి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.భూసారాన్ని పరిరక్షించడంతో పాటు రైతుల ఆరోగ్యం బాగుండాలంటే రసాయన యూరియా వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని




ఆయన స్పష్టం చేశారు. సాధారణ ఎరువులకు బదులుగా నానో యూరియా, నానో డీఏపీలను వినియోగిస్తూ సాగు చేపట్టాలని సలహా ఇచ్చారు.అలాగే, ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులు తాము సాగు చేస్తున్న పంటల వివరాలను, ఫార్మర్ రిజిస్ట్రేషన్ ద్వారా ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. పంటల సాగు విషయంలో ఎప్పటికప్పుడు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మహేశ్‌తో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యతో పాటు ఉపాధి నైపుణ్యాలపై దృష్టి పెట్టాలి

**ఏకలవ్య మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ దివాకర టీఎస్**

**టీ మీడియా,ఆగస్ట్18,సింగరేణి(కారేపల్లి):**
విద్యార్థులు చదువులో రాణించడంతో పాటు భవిష్యత్‌లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సూచించారు.మంగళవారం సింగరేణి మండలం రేలకాయలపల్లిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల ప్రవేశాలు,విద్యా ఫలితాలు, భోజనం,వసతి సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.తరగతి గదుల్లో బోధనా తీరును పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు.వారి ఆసక్తులు, భవిష్యత్ లక్ష్యాలు,ఉన్నత విద్యలో ఎంచుకోవాలనుకుంటున్న కోర్సులపై ఆరా తీశారు.విద్యార్థులకు వివిధ కోర్సులు,ఉద్యోగ అవకాశాలపై కెరీర్ గైడెన్స్ ద్వారా అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. లైబ్రరీ, మ్యూజిక్ రూమ్,ఆర్ట్స్ గ్యాలరీ,సైన్స్ ల్యాబ్‌లను కలెక్టర్ పరిశీలించారు.సైన్స్ ల్యాబ్‌లో విద్యార్థులు రూపొందించిన వివిధ ఆవిష్కరణలను తిలకించి వారిని అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు.పోటీ ప్రపంచంలో కేవలం విద్యార్హతలే కాకుండా కమ్యూనికేషన్ స్కిల్స్,సాంకేతిక పరిజ్ఞానం, సమస్య పరిష్కార సామర్థ్యం,నాయకత్వ లక్షణాలు



ఎంతో అవసరమని పేర్కొన్నారు.

**అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి**

అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అధికారులు,విద్యాలయ కమిటీ సభ్యులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం-–చీమలపాడు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం, నూతన రోడ్డు నిర్మాణం,పాఠశాల ప్రహరీ గోడపై సోలార్ విద్యుత్ కంచె ఏర్పాటు,ప్రాంగణంలో అదనపు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యల పరిష్కారానికి అవసరమైన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, విద్యా సామగ్రి, ప్రయోగశాలలు, లైబ్రరీ,క్రీడా సదుపాయాలు, విద్యుత్, తాగునీరు తదితర వసతులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు.విద్యార్థుల ఆరోగ్యం, పారిశుద్ధ్యం,నాణ్యమైన ఆహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు.సుమారు 9.57 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన కొనసాగుతోంది.విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం సమకూరుస్తున్న వసతులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి తహసీల్దార్ వెంకటేశ్వర్లు,పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్,ఆర్ఐ జగదీశ్,గ్రామ సర్పంచ్ తేజావత్ శిరీష,ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లను కొనసాగించాలి

**తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత**

**టీ మీడియా, ఆగస్టు 18, టేక్మాల్ :**
పేద కుటుంబాల్లో పెళ్లిళ్లకు ఆర్థిక భరోసానిచ్చే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసేందుకు కుట్ర పన్నుతోందని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు భక్తుల వీరప్ప తీవ్ర స్థాయిలో ఆరోపించారు. బి ఆర్ ఎస్ అధిష్టానం పిలుపు మేరకు మంగళవారం టేక్మాల్‌లో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.ముందుగా స్థానిక జయశంకర్ సార్ చౌరస్తా వద్ద రహదారిపై బైఠాయించి ప్రభుత్వం వర్ధిల్లాలి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటూ నినాదాలు చేశారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా తహసీల్దార్



కార్యాలయానికి చేరుకుని, తహసీల్దార్ తులసీరాంకు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వీరప్ప మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వం పేదింటి ఆడపిల్లల పెళ్లి భారం తగ్గించేందుకు కల్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. నిరసన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ చింత స్వప్న, మాజీ సర్పంచులు భక్తుల వరలక్ష్మి, నాయికోటి సుప్రజ, శ్రీనివాస్, సంగయ్య మరియు స్థానిక బి ఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు సలీం, సిద్దయ్య, భాస్కర్, రమేశ్ నాయక్, రవి, గోవిందచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాస్పత్రిలో ఎంపీ రఘురాం రెడ్డి తనిఖీ



**⏭ మందుల కొరత, సౌకర్యాలపై ఆరా**

**టీ మీడియా, ఆగస్టు 18 ,కొత్తగూడెం:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఐసీయూ (ఇంటెన్సివ్ కేర్ యూనిట్)తో పాటు జనరల్ వార్డును పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల నిల్వలు మరియు ఇతర వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీ సమయంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ అందుబాటులో లేకపోవడం గమనార్హం. మందుల స్టాక్‌కు సంబంధించిన వివరాలపై ఆరా తీయగా, ఇటీవలె బదిలీపై వచ్చానని అక్కడ అందుబాటులో ఉన్న ఒక మహిళా వైద్యురాలు సమాధానమిచ్చారు. ఆస్పత్రిలో మందుల కొరత ఉందంటూ తనకు పలు ఫిర్యాదులు అందాయని, రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా ఎంపీ అధికారులను ఆదేశించారు. అనంతరం దిశ సమావేశం సమయం కావడంతో ఆయన మధ్యాహ్నం 3:10 గంటల ప్రాంతంలో కలెక్టరేట్ కు బయలుదేరి వెళ్లారు.

# పనులు వేగంగా పూర్తి చేయాలి



**⏭ అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య**

**టీ మీడియా, ఆగస్టు 18, రామకృష్ణాపూర్;**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో మంగళవారం మంచిర్యాల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.వాటర్ ట్యాంక్, సి.సి. రోడ్లు, డ్రైన్లు, వైకుంఠధామం, మున్సిపల్ కార్యాలయ గదుల నిర్మాణ పనుల్లో నాణ్యత పాటిస్తూ గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్యం మెరుగుపరచడం, ట్రేడ్ లైసెన్సుల పునరుద్ధరణ, పెండింగ్ పెన్షన్ ఫైళ్లను సకాలంలో పరిష్కరించాలని చెప్పారు.అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.ఈ పర్యటనలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి, కమిషనర్ మురళీకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

# చేతన ఫౌండేషన్ నోట్ బుక్స్ ఉచిత పంపిణీ



**టీ మీడియా ,ఆగస్టు 18, కూసుమంచి:**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు చేతన ఫౌండేషన్ వారు 700 నోట్ బుక్స్ మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. మండల కేంద్రం కూసుమంచి ప్రాథమిక పాఠశాల, కూసుమంచి ఎస్సి కాలనీ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన 700 నోట్ బుక్స్ ను కూసుమంచి ఎంఈఓ రాయల. వీరస్వామి విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా చేతన ఫౌండేషన్ ముఖ్య బాధ్యులు ముత్తినేని సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కోసం సుమారు 20 వేల రూపాయలు విలువైన నోట్ బుక్స్ అందిస్తున్నామని, విద్యార్థులు వాటిని ఉపయోగించుకోవాలని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. గతంలో తమ ఫౌండేషన్ ద్వారా కూసుమంచి ఉన్నత పాఠశాలకు 2 లక్షల రూపాయిల విలువైన ఎల్ ఈ డి టీవీ అందించామని, కరోనా సమయంలో నిరుపేద విద్యార్థులకు లక్ష రూపాయల విలువైన 100 స్కూల్ బ్యాగ్ కిట్స్ అందించినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాయల.వీరస్వామి మాట్లాడుతూ చేతన ఫౌండేషన్ సేవలు అభినందనియమని విద్యార్థులు వాటిని ఉపయోగించుకొని కష్టపడి చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండా.కృష్ణవేణి,ఎస్సీకాలనీ పాఠశాల హెచ్ ఎం భాస్కట్, పాఠశాల సిబ్బంది,చేతన ఫౌండేషన్ సభ్యులు సంతోష్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

# వీరుడికి మార్కోడు నీరాజనం



**⏭ జెండా ఆవిష్కరణ, ర్యాలీతో దద్దరిల్లిన గ్రామం**

**టీ మీడియా ఆగస్టు 18 ఆళ్లపల్లి :**

మార్కోడు గ్రామంలో తెలంగాణ పౌరుష ప్రతీక, బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామంలో రోజంతా పండుగ వాతావరణం కనిపించింది ?కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముర్కోడు గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి వెంకన్న గౌడ్ గౌడ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాపన్న గౌడ్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.వెంకన్న గౌడు మాట్లాడుతూ17వ శతాబ్దంలోనే నిరంకుశ మొఘల్ పాలకుల అరాచకాలను, పెత్తందారీ వ్యవస్థను ఎదిరించి నిలబడిన ధీశాలి పాపన్న గౌడ్ అని కొనియాడారు.సామాన్య గీత కార్మిక కుటుంబం నుండి వచ్చి, సొంతంగా సైన్యాన్ని నిర్మించి గోల్కొండ కోటను ఏలిన ఏకైక బహుజన వీరుడని గుర్తుచేశారు. పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, సామాజిక న్యాయం మరియు ఆత్మగౌరవం కోసం బహుజనులంతా ఐక్యంగా పోరాడడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు

**హోరెత్తిన బైక్ ర్యాలీ, నినాదాలు**

సభ అనంతరం గ్రామంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గౌడ సంఘ నాయకులు, యువకులు వందలాది బైక్‌లపై "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అమర్ హై", "జై గౌడ.. జై బహుజన్" అనే నినాదాలతో గ్రామాన్ని హోరెత్తించారు. ముఖ్య కూడళ్ల గుండా సాగిన ఈ ర్యాలీలో యువత పాపన్న గౌడ్ స్ఫూర్తిని చాటుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లోతాళ్లపల్లి కృష్ణారి, రామ్మూర్తి, రమేష్, శ్రీహరి, యుగంధర్,చిరంజీవి,రంజిత్, యాసారపు జనార్ధన్,పొదిల రాము,కోలగాని నరసింహారావు,రవికుమార్,రవి,శేఖర్,నవీన్,శ్రీకాంత్,నవీన్ ,అన్వేష్, హరీష్,సంతోష్,అజిత్,రణం శేఖర్, మల్లికార్జున్,మురళి,కొంపెల్లి సాంబయ్య, శ్రావణ్, సతీష్, సాయి, యాకయ్య,సాగర్, సాగర్,ఎల్ల గౌడ్,సదయ్య, నవజీవన్, వినయ్,ఎల్ల గౌడ్,సుధాకర్,నరేష్, సంఘం కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన



**టీ.మీడియా,ఆగస్టు18 ,చింతూరు:**

గత పది సంవత్సరాల నుండి రోడ్డు సౌకర్యం లేక ఎస్టి గొల్ల బజారు కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. అనేకసార్లు ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి రోడ్డు సమస్యను తీసుకువెల్లినాకానీ నామమాత్రంగా తూతూ మంత్రంగా గుంటలు పూడ్చుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాఈ. పాలకులు మారుతున్నా అధికారులు రిటైర్మెంట్ కూడా అవుతున్నారు కానీ రోడ్డు సమస్య మాత్రం అలాగే ఉండిపోయింది.నిత్యం విద్యార్థులు వృద్ధులు మహిళలు బీసీ కాలనీ నుండి గొల్ల బజారు మీదుగా ఇదే రోడ్డుపై నడవాల్సి ఉండగా కాలు పెడితే జారీ పడిపోయే విధంగా రోడ్డు బురద మయంగా మారి ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారింది.దీనికి నిరసనగా మంగళవారం బిసి గొల్ల బజార్ కాలనీ ప్రజలు బురద మయంగా ఉన్న రోడ్డుపై నిరసనగా వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఇ ప్పటికైనా అధికారులు పాలకులు రోడ్డు సమస్యపై దృష్టి సారించి త్వరితగతిన సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో రానున్న స్థానిక ఎన్నికలను మూకుమ్మడిగా బహిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# యూనియన్ బ్యాంక్ ముందు




**⏭ సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ధర్నా**

**టీ మీడియా, ఆగస్టు 18, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో యూనియన్ బ్యాంక్ ఎదుట మంగళవారం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ధర్నా నిర్వహించింది.2024లో సింగరేణి-యూనియన్ బ్యాంక్ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం 70 ఏళ్లలోపు విశ్రాంత ఉద్యోగులకు రూ.30 లక్షల ప్రమాద బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటయ్య మాట్లాడుతూ బ్యాంక్ నిర్లక్ష్యం వల్ల సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల కుటుంబాలు నష్టపోతున్నాయని అన్నారు. వెంటనే బీమా అమలు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.అనంతరం బ్యాంక్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను రద్దు చేయాలి



**⏭ టి డబ్ల్యూ యం ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ గుండా**

**టీ మీడియా ,ఆగస్టు 18 ,కూసుమంచి:**

పేదలకు సత్వర న్యాయం జరగాలంటే తక్షణమే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం ( టీ డబ్ల్యూ ఎం ఎఫ్ ) ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గుండా ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు.మండల కేంద్రం కూసుమంచిలో మంగళవారం టి డబ్ల్యూ యం ఎఫ్ మండల ఇన్చార్జి కర్ల రామారావు అధ్యక్షతన సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు.సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీల గురించి, వార్డు సభ్యులు చర్చించడం జరిగినది. గతంలో స్థానిక ఎన్నికలు జరగనందున, ప్రజా ప్రతినిధులు లేకపోవడం తో ప్రభుత్వం జీవో నెంబర్ 33 ద్వారా ఇందిరమ్మ ఇళ్లు కమిటీ తీసుకు వచ్చిందని, ఆ కమిటీలో మెజార్టీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉండటం వలన అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో న్యాయం జరగడం లేదని ఆయన ఆరోపించారు. ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కమిటీ సభ్యులు ఏకపక్షంగా తమ పార్టీ వారికే ఇళ్లను కేటాయిస్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు.సమావేశంలో వార్డు సభ్యులు చెరుకుపల్లి వీరయ్య, ఐతగాని నవీన్, అర్వపల్లి ఉపేందర్ గౌడ్, మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం



**టీ.మీడియా,ఆగస్టు18 ,చింతూరు:**

చింతూరు మండలంలోని పేగ పంచాయతీ అల్లిగూడెం గ్రామంలో, చిడుమూరు పంచాయతీ జువ్విగూడెం గ్రామంలో "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చింతూరు మండల టీడీపీ అధ్యక్షులు మహ్మద్ జమాల్ ఖాన్, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఓబిలినేని నర్సింహారావు చౌదరి పాల్గొని గ్రామాల్లోని ప్రజలను కలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.టీడీపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని నాయకులు తెలిపారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తుర్రం ముత్తయ్య,స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్న గౌడ్ జయంతి

**టీ మీడియా, ఆగస్టు 18, ఆత్మకూరు :**

ఆత్మకూరు పట్టణంలో గాంధీజీ యొక్క నందు సర్దార్ పాపన్న గౌడ్ 376 జయంతి వేడుకలను గౌడ సంఘము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ పాపన్న గౌడ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలదండ వేసి మిఠాయిలు పంచుకొని జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు , అమర చింత ఉమ్మడి మండలాల అధ్యక్షులు తిరుపతయ్య గౌడ్, జనరల్ సెక్రెటరీ ఖానపురం వెంకటేష్ కోశాధికారి మేడిపల్లి నరసింహులుగౌడ్, గౌడ సంఘం నాయకులు గణేష్ గౌడ్ కృష్ణయ్య గౌడ్ బాలరాజుగౌడ్ అలివేంద్ర గౌడ్, రామచంద్రయ్య గౌడ్ ,గోపాల్



గౌడ్ ,రాఘవేంద్ర గౌడ్ ,పి నరసింహులు గౌడ్, రమేష్ గౌడ్, మేడపల్లి తిరుపతయ్య గౌడ్, దిలీప్ గౌడ్ మచ్చేందర్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సంతకాన్ని ఫోర్జరీ






**▶▶| చేసిన బ్యాంక్ మేనేజర్**

**టీ మీడియా, ఆగస్టు 18 , సూర్యాపేట:**
పభుత్వ శాఖలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీల కోసం సాధారణంగా జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ ఉన్నతాధికారుల పేరిట స్థానిక బ్యాంకుల్లో జాయింట్ ఖాతాలను నిర్వహిస్తుంటారు. శాఖకు సంబంధించిన నిధులను ఈ ఖాతాల్లో జమ చేయడంతోపాటు, అవసరమైన సందర్భాల్లో అధికారులు నిధులను డ్రా చేస్తుంటారు. అధికారులు బదిలీ అయినప్పుడు వారి సంతకాలను బ్యాంకు రికార్డుల్లో అప్‌డేట్ చేయడం సాధారణ ప్రక్రియ.అయితే సూర్యాపేట జిల్లాలో ఇదే సంతకాల అప్‌డేట్ ప్రక్రియను ఆసరాగా చేసుకుని ఓ బ్యాంకు మేనేజర్ ఏకంగా జిల్లా కలెక్టర్ సంతకాన్నే ఫోర్జరీ చేయడం కలకలం రేపింది. డీఆర్డీఏ పీడీ సన్యాసయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేరిట ఉన్న జాయింట్ బ్యాంకు ఖాతాకు సంబంధించిన సంతకాల అప్‌డేట్ ప్రక్రియలో కొటక్ మహీంద్రా బ్యాంక్ మేనేజర్ రఘు ప్రసాద్ అక్రమానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.సంతకాల అప్‌డేట్ పేరుతో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంతకాన్ని రఘు ప్రసాద్ ఫోర్జరీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అనంతరం ప్రభుత్వ ముద్ర కోసం ఫోర్జరీ చేసిన పత్రాలను తీసుకుని సూర్యాపేట కలెక్టరేట్‌కు వచ్చాడు. అయితే కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రత్యేకమైన రంగుతో సంతకం చేస్తుండటంతో.. రఘు ప్రసాద్ తీసుకొచ్చిన పత్రాల్లోని సంతకం రంగు భిన్నంగా ఉండటాన్ని కలెక్టరేట్ సహాయక సిబ్బంది గమనించారు.దీంతో అనుమానం వచ్చిన సిబ్బంది వెంటనే విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పత్రాలను పరిశీలించిన కలెక్టర్.. తన సంతకం ఫోర్జరీ చేసినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఫిర్యాదు మేరకు చివ్వెంల పోలీసులు కేసు నమోదు చేసి కొటక్ మహీంద్రా బ్యాంక్ మేనేజర్ రఘు ప్రసాద్‌ను అరెస్ట్ చేశారు.జిల్లా పాలనాధికారి సంతకాన్నే ఫోర్జరీ చేసిన ఘటన సూర్యాపేటలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అసలు కలెక్టర్ సంతకాన్ని ఫోర్జరీ చేయడానికి రఘు ప్రసాద్ ఎందుకు ప్రయత్నించాడు? ఈ వ్యవహారం వెనుక ఎవరైనా ఉన్నారా? ఫోర్జరీ చేసిన పత్రాలను ఉపయోగించి ప్రభుత్వ నిధులకు సంబంధించిన ఎలాంటి అక్రమాలకు పాల్పడేందుకు ప్రయత్నించాడు? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బంపర్‌పై విద్యార్థులు.. ప్రమాదకర ప్రయాణం

- **నిబంధనలకు విరుద్ధంగా చిన్నారుల ప్రయాణం**
- **పాఠశాల యాజమాన్యం తీరుపై విమర్శలు**

**టీ మీడియా, ఆగస్ట్18, సింగరేణి(కారేపల్లి):**
విద్యార్థులను సురక్షితంగా పాఠశాలకు తరలించాల్సిన వాహనంలోనే ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సింగరేణి మండలంలో ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు టాటా ఏస్ వాహనం వెనుక బంపర్‌పై నిల్చుని ప్రయాణిస్తున్న దృశ్యం కనిపించింది.వాహనం లోపల సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించడంతో పాటు పైభాగంలో పెద్ద ఎత్తున బ్యాగులు ఉంచి రవాణా చేస్తున్నట్లు కనిపిస్తోంది.వాహనం వెనుక భాగంలో ఎలాంటి రక్షణ లేకుండా విద్యార్థులు నిల్చుని ప్రయాణించడం ప్రమాదానికి ఆహ్వానం




పలకడమేనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వాహనం ఒక్కసారిగా బ్రేక్ వేసినా,అదుపుతప్పినా లేదా మరో వాహనం ఢీకొన్నా విద్యార్థులు కిందపడే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు.విద్యార్థుల రవాణా విషయంలో భద్రతా నిబంధనలు పాటించాల్సిన పాఠశాల



యాజమాన్యం ఇలాంటి ప్రమాదకర ప్రయాణాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత విద్యాశాఖ, రవాణా, పోలీసు అధికారులు వెంటనే స్పందించి వాహనాన్ని తనిఖీ చేయడంతో పాటు విద్యార్థుల భద్రతకు ముప్పు కలిగించే విధంగా రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# రైతులకు ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**టీ మీడియా, ఆగస్టు 18 దేవరకద్ర:**
మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద దేవరకద్ర మున్సిపాలిటీ ఉ మండలం కు చెందిన రైతులకు వ్యవసాయ అవసరాల నిమిత్తం 40 ట్రాన్స్ఫార్మర్లు మరియు ఏ బి స్విచ్ లు, వైర్లు, పోల్స్ పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..రైతుల సంక్షేమమే ధ్యేయంగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.ప్రస్తుతం వర్షాలు అంతంత మాత్రంగానే ఉండటంతో పలువురు రైతులు బోర్లపై ఆధారపడి వ్యవసాయం కొనసాగిస్తున్నారని, ఈ నేపథ్యంలో విద్యుత్‌కు సంబంధించిన సమస్యలు తలెత్తకుండా రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని దేవరకద్ర నియోజకవర్గానికి సుమారు 800 ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరగా ప్రభుత్వం వెంటనే స్పందించి 800 ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేసిందని పేర్కొన్నారు.ఇందులో భాగంగా దేవరకద్ర మండలానికి మొదటి విడతలో 40 ట్రాన్స్‌ఫార్మర్లను రైతులకు అందజేస్తున్నామని, మరో పది రోజుల్లో మరో 60 ట్రాన్స్‌ఫార్మర్లను అందజేస్తామని తెలియజేశారు.ట్రాన్స్ఫార్మర్ల పంపిణీకి సంబంధించి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో కార్యక్రమాలు నిర్వహించి రైతులకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ల ను ఎప్పటికప్పుడు అందజేస్తామని పేర్కొన్నారు.ట్రాన్స్‌ఫార్మర్లతో పాటు వైర్లు, ఏబీ స్విచ్ లు, పోల్స్ తదితర అవసరమైన విద్యుత్ సామగ్రిని రైతులకు అందిస్తున్నామని తెలిపారు.
ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవరకద్ర నియోజకవర్గంలో రైతుల అవసరాల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ముఖ్యంగా విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు 13 సబ్‌స్టేషన్ లకు శంకుస్థాపన చేసామని, దానికి సంబంధించిన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే 500 ట్రాన్స్‌ఫార్మర్లను దేవరకద్ర నియోజకవర్గ రైతులకు అందజేశామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిరిసిల్లలో భారీ అగ్నిప్రమాదం..

- **యూపీకి చెందిన కార్మికుడు మృతి**

**టీ మీడియా, ఆగస్టు 18 , సిరిసిల్ల :**
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పెద్దూరు శివారులోని మహాలక్ష్మి ఫర్నిచర్ దుకాణంలో మంగళవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీగా మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా 3 ఫైర్ ఇంజన్లతో సిబ్బంది దాదాపు మూడు గంటలకు పైగా శ్రమించి మంటలను ఆర్పి వేశారు.ఈ ప్రమాదంలో రాత్రి దుకాణంలో నిద్రించిన ఉత్తర్‌ప్రదేశ్‌కి చెందిన ఒక కార్మికుడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న డీఎస్పీ నాగేంద్ర చారి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. డెడ్‌బాడీని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. దాదాపుగా 40 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు దుకాణ యజమాని తెలిపారు.




పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# కోతులను తప్పించబోయి కారు బోలా



**టీ మీడియా, ఆగస్టు 18 భూదాన్ పోచంపల్లి :**
కోతులను తప్పించబోయి ప్రమాదవశాత్తు కారు ఫల్టీ కొట్టిన ఘటన మైసమ్మ కత్వ సమీపాన మంగళవారం చోటుచేసుకుంది. భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని రేవనపల్లి గ్రామానికి చెందిన సురుకంటి బస్వారెడ్డి పోచంపల్లి నుండి హైదరాబాద్ కు కారులో ప్రయాణిస్తున్నాడు. పోచంపల్లి– కొత్తగూడెం ప్రధాన రహదారిలో కత్వ సమీపంలో కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. ఈ క్రమంలో రహదారిపై ఉన్న కోతులను తప్పించబోయి ప్రమాదవశాత్తు కారు ఫల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్వారెడ్డి స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డాడు. విషయం తెలిసిన పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

# జెడ్ పి హై స్కూలులో కంప్యూటర్లు



- **ప్రారంబించిన ప్రధానోపాధ్యాయుడు**

**టీ మీడియా, ఆగస్టు 18 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిజిటల్ విద్య అందించే దిశగా కొత్తగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ లను ప్రధానోపాధ్యాయుడు గుండ్రాతి నరసింహ్ గౌడ్ ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత నిస్తుందని కావునా విద్యార్థులకు డిజిటల్ విద్య కంప్యూటర్ ల్యాబ్ లో నైపుణ్యం పొందాలని ఉన్నత స్థాయిలకు చేరాలని సూచించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యాధులు నివారణకు డ్రై డే నిర్వహించాలి



- **జిల్లా ప్రోగ్రాం అధికారి**

**టీ మీడియా, ఆగస్టు 18 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణములో డ్రై డే కార్యక్రమం సందర్శించి అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఫిష్ పాండా ను పరిశీలించి తొందరలో పాండా ను శుభ్రం చేయించి అందులో గంబూసియా చేప లేదా మస్కిటో ఫిష్ అనేది దోమల నివారణకు ఉపయోగపడే ఒక చిన్న రకం మంచినీటి చేప మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులను వ్యాప్తి చేసే దోమలను లార్వా దశలోనే నాశనం చేయడానికి దీనిని ఉపయోగిస్తాము అని డాక్టర్ వంశీ కృష్ణ అన్నారు అలాగే వానాకాలంలో జ్వరాలు రావడానికి ప్రధాన కారణం వైరస్ బ్యాక్టీరియాలు ఈగలు దోమలు కీటకాలు మొదలగు సూక్ష్మజీవులు వివిధ రకాలుగా వివిధ రూపాలలో మన శరీరంలోకి చేరుకొని వివిధ రకాలైన వ్యాధులను కలుగజేస్తుంటాయి ప్రధానంగా దోమల ద్వారా మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా ఫైలేరియా మెదడువాపు వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి దోమలను నివారించేందుకు నిరంతరం ప్రతి రెండు మూడు రోజులకు ఒకసారి ఇంట్లో ఉన్న వాటర్ ట్యాంకులు గాని సంపులు గాని కుండలు గాని ప్లాస్టిక్ డ్రమ్ములు గాని ఎక్కువ రోజులు నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ఓంప్రకాష్ మండల ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్ హెల్త్ అసిస్టెంట్స్ రాజశేఖర్ జిల్లా ఏ ఎల్ వో టీమ్ గంధం రాజు గోపాల్ రెడ్డి లక్ష్మణ్ ఆశ కార్యకర్తలు బ్రీడింగ్ చక్కర్ పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



**టీ మీడియా, ఆగస్టు 18 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరుపట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు స్థానిక సుభాష్ చౌరస్తాలో జరిగాయి ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బహుజనుల ఆత్మగౌరవం సామాజిక న్యాయం కోసం పోరాడిన మహోన్నత యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ సామాజిక సమానత్వానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ గౌడ్ పబ్బ శేఖర్ గౌడ్ రంగస్వామి గౌడ్ శివశంకర్ గౌడ్ ఎన్ ఆర్ జి డైరెక్టర్ రామన్ గౌడు కమలాపురం వెంకటయ్య గౌడ్ సర్వయ్య గౌడు వెంకటయ్య గౌడ్ ప్రభాకర్ గౌడ్ నరసింహ గౌడ్ బాలరాజ్ గౌడ్ రమేష్ గౌడు ఉమేష్ గౌడ్ రాజా గౌడ్ గిరిజ గౌడు జనార్దన్ గౌడ్ మోహన్ గౌడ్ ప్రవీణ్ గౌడ్ మణిదీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు